కళాయాత్రికుడికి ఘన స్వాగతం

పోచన్నను అభినందిస్తున్న అభిమానులు, పట్టణ ప్రజలు

చెన్నూర్ టౌన్, జూన్ 12 : లైవ్ డ్రాయింగ్స్ ప్రాముఖ్యతను నేటి తరానికి తెలిపి, వారిలో స్ఫూర్తిని నింపేందుకు చెన్నూర్ పట్టణానికి చెందిన ఏల్పుల పోచం చేపట్టిన 'కళాయాత్ర కశ్మీర్-కన్యాకుమారి' జూన్ 7న ముగిసింది. యాత్రను విజయవంతంగా పూర్తిచేసుకొని బుధవారం స్వగ్రామానికి తిరిగి వచ్చిన పోచన్నకు చెన్నూర్ పట్టణంలో ఘన స్వాగతం లభించింది. పట్టణంలోని జలాల్ పెట్రోల్ బంక్ నుంచి డీజే సౌండ్స్, అభిమానుల నృత్యాలు, నినాదాలతో ఇంటి వరకు ర్యాలీగా తీసుకెళ్లారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన అభిమానులు, కళాకారులు, చిత్రకారులు పెద్దఎత్తున నృత్యాలు చేశారు. శాలువాలతో సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. పట్టణానికి చెందిన పలువురు ప్రజలు, అభిమానులు, వాకర్స్ సొసైటీ సభ్యులు అభినందించారు.

పోడు రైతులకు అండగా ఉంటా

మాట్లాడుతున్న సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్‌బాబు

కాగజ్‌నగర్, జూన్ 12 : సిర్పూర్ నియోజకవర్గంలోని పోడు రైతులకు అండగా ఉంటానని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. మండలంలోని అంకుసాపూర్‌లో బుధవారం గ్రామస్తులు, రైతులతో సమావేశం నిర్వహించారు. అటవీ శాఖ అధికారులు రైతులను భయభ్రాంతులకు గురిచేస్తే ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు కొంగ సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొనానరు.

కొనసాగుతున్న ఈసెట్ కౌన్సెలింగ్

బెల్లంపల్లి, జూన్ 12 : బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హెల్ప్ లైన్ సెంటర్‌లో టీజీ ఈసెట్-2024 కౌన్సెలింగ్ కొనసాగుతున్నది. ఆన్‌లైన్ వివరాలు నమోదు చేసుకున్న తర్వాత విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలను అధికారులు పరిశీలించారు. బుధవారం 95 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ రవీందర్‌రెడ్డి తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన

మందమర్రి రూరల్, జూన్ 12 : మండలంలోని పొన్నారం, వెంకటాపూర్ గ్రామాల్లో ఉపాధి పనులను ఎంపీడీవో రాజేశ్వర్ బుధవారం పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏపీఎం లలిత కుమారి, ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లలో తనిఖీలు

చెన్నూర్, జూన్ 12 : పట్టణంలోని పలు హోటళ్లలో బుధవారం మున్సిపల్ అధికారులు తనిఖీలు చేశారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో పలు హోటళ్లకు జరిమానా విధించారు. జీపీ మెస్‌కు రూ.వెయ్యి, హయన్ బార్‌కు రూ.3 వేలు జరిమానా విధించారు. ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ హరి నాథ్, మున్సిపల్ సిబ్బంది శ్రావణ్‌కుమార్, సదానందం, సమ్మయ్య, మథీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య

తిర్యాణి, జూన్ 12 : తిర్యాణి మండలం భీంజీగూడ జడ్పీ పరిధి బుగ్గగూడ గ్రామానికి చెందిన ఆత్రం ఇంద్రుబాయి (16) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రమేశ్ తెలిపారు. ఆత్రం భీంబాయి చిన్న కూతురు ఇంద్రుబాయి.. తనకు వరుసకు మామ అయ్యే మడావి జాడితో తరుచుగా ఫోన్ మాట్లాడుతుండేది. విషయం ఇంట్లో తెలిసి మందలించారు. దీంతో మనస్థాపం చెందిన ఇంద్రుబాయి, పురుగుల మందు డబ్బాతో చెనుకు వెళ్లింది. గమనించిన తల్లి అక్కడికి వెళ్లింది. అప్పటికే మందు తాగడంతో ఆసిఫాబాద్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతిచెందింది. భీంబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

అనుమతి లేకుండా క్లినిక్‌లు నిర్వహిస్తున్న 12 మందిపై కేసు

మంచిర్యాల ఏసీసీ, మే 12: నకిలీ వైద్యులపై రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ కొరడా ఝుళిపిస్తున్నది. మంచిర్యాల, కుమ్రం భీం జిల్లాలో మెడికల్ కౌన్సిల్ నిర్వహకులు రంగంలోకి దిగారు. ఆర్ఎంపీ, పీఎంపీలు నిర్వహిస్తున్న క్లినిక్‌లపై ఆకస్మిక తనిఖీలు చేశారు. అనుమతి లేకుండా 12 క్లినిక్‌ల నిర్వాహకులపై ఎన్ఎంసీ/టీఎస్ఎంసీ నిబంధనలకు లోబడి ఎన్ఎంసీ సెక్షన్ 34/54 ప్రకారం, 91 సీఆర్పీసీ ప్రకారం ఎఫ్ఐఆర్, కేసు నమోదు చేసినట్లు టీజీఎంసీ మెంబర్, స్టేట్ లీగల్ ఎథికల్ అండ్ యాంటీ క్వాకరీ కమిటీ మెంబర్ డా.యెగ్గెన శ్రీనివాస్ బుధవారం తెలిపారు. మొండయ్య పీఎంపీ ధన్వంతరీ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కృష్ణాకాలనీ శ్రీ రాంపూర్, గుండా సుధాకర్ శ్రీ రామ్ క్లినిక్ సీసీసీ నస్పూర్, చుంచు శంకరయ్య శ్రీ సాయి క్లినిక్ సీసీసీ నస్పూర్, బిట్ల వెంకటస్వామి విజయ లక్ష్మి క్లినిక్ సీసీసీ నస్పూర్, అతికం శ్రీనివాస్ శ్రీనివాస క్లినిక్ సీసీసీ నస్పూర్, నిగ్గల కుమార స్వామి శ్వేత క్లినిక్ సీసీసీ నస్పూర్, పోషం పాలచెట్టు ఏరియా మందమర్రి, జీ లక్ష్మణ్ నందిని క్లినిక్ కాగజ్ నగర్, అశోక్ మంచాల పద్మావతి క్లినిక్ కాగజ్ నగర్, ఉస్మాన్ ఐబీ చౌరస్తా లక్షెట్టిపేట రోడ్ మంచిర్యాల, సంతోష్ నియర్ ఓల్డ్ వసంత టాకీస్ మంచిర్యాల, సురేశ్ మంచిర్యాల మెడికల్ కాలేజ్ వెనకాల కాలేజ్ రోడ్ మంచిర్యాల వారి పైన కేసులు నమోదైనట్లు స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో గతంలో టీజీఎంసీ బృందం తనిఖీలు నిర్వహించింది. నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న మూడు ప్రైవేట్ దవాఖానలు, వైద్యులకు మెమోలు అందించినట్లు టీజీఎంసీ కమిటీ మెంబర్ డా.యెగ్గెన శ్రీనివాస్ తెలిపారు.

ఎలుగుబంటి దాడిలో యువకుడికి గాయాలు

సిర్పూర్(టీ), జూన్ 12 : సిర్పూర్(టీ) మండలం కొమ్ముగూడ గామానికి చెందిన జాడి తిరుపతికి ఎలుగుబంటి దాడిలో గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతి బుధవారం ఉదయం మేకలు మేపేందుకు అటవీ ప్రాంతానికి వెళ్లాడు. ఆకస్మాత్తుగా ఎలుగుబంటి తిరుపతిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో కుటుంబసభ్యులు సిర్పూర్(టీ) సామాజిక దవఖానకు తరలించారు. ఈ విషయంపై సిర్పూర్(టీ) ఎఫ్ఆర్వో పూర్ణచందర్ రావును సంప్రదించగా, దాడి ఘటన వాస్తవమేనని, మరింత సమాచారం కోసం ఘటనా స్థలానికి వెళ్లి నిర్ధారించుకోనున్నట్లు వివరించారు.

PUBLIC NOTICE

I, issue the Public Notice on behalf of SHRIRAM FINANCE LTD Godavarikhani Branch as under:

Sri Gandam Radhakrishna S/o Rajanarsu R/o Gandhinagar, Godavarikhani Mandal of Peddapalli District needs loan by mortgaging the below mentioned property and the Finance Company also accepted for the same after verifying all the relevant documents with regard to the above said property.

SCHEDULE OF THE PROPERTY

Schedule-A

All that the part and parcel of open land to an extent of 208 Square yards each of plot Nos. 62 & 63 in Sy.No. 304/5, situated at Jaipur village of Jaipur Mandal of Mancherial District bounded as under:

Boundaries for Plot No. 63
East : Plot No. 56
West : 30 Feet wide Road
North : Plot No. 62 of Vendee
South : Plot No. 64 of J. Srinivas

Boundaries for Plot No. 62 **Schedule-B**
East : Plot No. 57
West : 30 Feet wide Road
North : Plot No. 61
South : Plot No. 63 of Vendee

It is hereby informed that if any one has any objection with respect to the above property, please contact within 3 days from the date of notice with proper evidence, in default, SHRIRAM FINANCE LTD, Godavarikhani Branch will release the loan amount treating that there is no objection from anybody and no objection will be entertained thereafter.

Sd/- **Pettem Srinivas,** Advocate
Godavarikhani. Mobile No. 98494 28033



కన్నెపల్లిలోని జడ్పీ సెకండరీ పాఠశాలలో ఇంకా కొనసాగుతున్న పనులు

రామకృష్ణాపూర్ : కళాశాల(గురుకుల పాఠశాల)పై చెదిరిపోయిన టార్పాలిన్

సమస్యలతో స్వాగతం

- సర్కారు బడుల్లో మొదటి రోజే ఇబ్బందులు
- నిలిచిపోయిన 'మన ఊరు- మన బడి'.. నత్తనడకన 'అమ్మ ఆదర్శ పాఠశాల' పనులు

మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో పునఃప్రారంభం రోజునే పాఠశాలలు.. విద్యార్థులకు సమస్యలతో స్వాగతం పలికాయి. మొదటి రోజే సర్కారు బడుల్లో పిల్లలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. 'మన ఊరు- మన బడి' పనులు నిలిచిపోగా.. 'అమ్మ ఆదర్శ పాఠశాల' పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో చాలా పాఠశాలల్లో అరకొర వసతుల నడుమ.. చెట్ల కింద చదువులు సాగాయి.

- చెన్నూర్/కౌటాల/పెంచికల్ పేట్/శ్రీరాంపూర్/జైపూర్/లక్షెట్టిపేట/నెన్నెల/కన్నెపల్లి/కోటపల్లి, జూన్ 12

- చెన్నూర్ పట్టణంలో 14 ప్రాథమిక, 4 ఉన్నత పాఠశాలలున్నాయి. ఇక్కడ మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగునీటి ట్యాంకులు లేవు. అలాగే పాఠశాలల భవనాలకు అవసరమైన మరమత్తులతో పాటు, విద్యుత్ సౌకర్యం కూడా లేదు. ఈ పనులన్నీ పాఠశాలలు ప్రారంభానికి ముందే పూర్తికావాల్సి ఉండగా, ఏ ఒక్క చోటా పూర్తి స్థాయిలో జరుగలేదు. కొన్ని పాఠశాలల్లో అసంపూర్తిగా ఉండగా, మరికొన్ని పాఠశాల్లో కొనసాగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పాఠశాలల్లో సకాలంలో పనులు పూర్తి కాలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో దుస్తులు సరఫరా కాలేదు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి రెండు చొప్పున యూనిఫామ్స్ ఇవ్వాల్సి ఉండగా, పంపిణీ చేసిన చోట ఒక్కోటి చొప్పున మాత్రమే ఇచ్చారు. అవి కూడా కొలతలకు సరిపడా లేకపోవటంతో ఉపయోగం లేకుండా పోయే పరిస్థితి నెలకొన్నది.
- కౌటాల మండలంలోని ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులకు అల్పాహారం అందించలేదు. విషయమై ఉపాధ్యాయులను 'నమస్తే' ప్రశ్నించగా.. 'స్వయం సహాయక సంఘాలకు బిల్లులు రానిది ఎలా పెడతారు..' అని సమాధానం ఇచ్చారు. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాగి జావ నిర్వాహకులకు ఉపాధ్యాయులే వత్తాసు పలకడం వారి పనితీరుకు అద్దంపడుతున్నది. అలాగే ఏ ఒక్క పాఠశాలలోనూ తాగునీరు, మరుగుదొడ్లకు నీరందలేదు. ఏదో వచ్చామా.., పోయామా.. అన్నట్లుగా ఉపాధ్యాయులు వ్యవహరించారని పలువురు విమర్శిస్తున్నారు. ప్రారంభ సంబురం ఒకటి రెండు పాఠశాలలో తప్ప ఎక్కడా కనిపించలేదు. కౌటాల, ముత్తంపేట జడ్పీఎస్ఎస్‌లలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను అందించి, ఆవరణలో బెలూన్‌లు పెట్టి విద్యార్థులను ఆహ్వానించారు.
- పెంచికల్ పేట్ మండలంలోని మొర్లిగూడ ప్రాథమిక పాఠశాల.. ఉదయం 11 గంటలు దాటినా ఉపాధ్యాయుడు రాక తాళం తీయలేదు. దీంతో విద్యార్థులు వెనుదిరిగి ఇండ్లకు వెళ్లారు. ఐదు రోజుల ముందు బడిబాట నిర్వహించినా ఒక రోజు మాత్రమే హాజరై, మిగిలిన రోజులు పట్టించుకోలేదని వారి తీరుపై గ్రామస్తులు మండిపడుతున్నారు.
- నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో నస్పూర్, సీతారాంపల్లి, తీగల్‌పహాడ్ విలేజ్ శ్రీరాంపూర్‌లో హైస్కూళ్లు ఉన్నాయి. అలాగే సింగాపూర్, తాళ్లపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో 2 అప్పర్ ప్రైమరీ స్కూళ్లు ఉన్నాయి. 10 మండల పరిషత్, ఒక ఉర్దూ పాఠశాల ఉన్నది. 11 మండల పరిషత్ పాఠశాలల్లో కేవలం 3 చోట్ల మాత్రమే విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించారు. కొన్ని పాఠశాలకు ఉపాధ్యాయులు గైర్హాజరయ్యారు. ఆరా తీయగా ఉద్యోగోన్నతుల విషయమై డీఈవో వద్దకు వెళ్లినట్లు విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు తెలిపారు. అన్ని పాఠశాల్లో మౌలిక సదుయాలు ఉన్నా, నిర్వాహణకు నోచుకోవడం లేదు. పాఠశాలల్లో తాగు నీరు కరువైయింది. ఏ ఒక్క విద్యార్థికి కూడా యూనిఫామ్స్ అందలేదు.
- జైపూర్ మండలంలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు కొత్త సంబురంతో పాఠశాలకు వెళ్లగా, 50 శాతం కూడా హాజరు నమోదు కాలేదు. వచ్చిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు అందజేశారు.
- లక్షెట్టిపేట పట్టణంలోని ఆంధ్రబోర్, లక్ష్మీపూర్ పాఠశాలలోల మాత్రమే విద్యార్థులకు అల్పాహార అందజేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మాత్రమే అందించారు.
- నెన్నెల మండలంలోని 34 ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీఎస్ ఎస్, ఆశ్రమ పాఠశాలలు తెరుచుకున్నాయి. విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరు కాలేదు. పాఠ్యపుస్తకాల పంపిణీ అంతంత మాత్రంగానే సాగింది. యూనిఫామ్స్ కూడా పాఠశాలలకు చేరుకోలేదు. కొన్నిపాఠశాలలో యూనిఫాం, పుస్తకాలు సకాలంలో చేరుకోలేదు. పనులు ముందుకు సాగలేదు.
- కన్నెపల్లి మండల కేంద్రంలోని జడ్పీ, మండల పరిషత్ పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు కాగా, పనులు పూర్తి కాలేదు. పాఠశాలల ప్రారంభంలోపే పనులు పూర్తి కావాల్సి ఉండగా, పూర్తి కాకపోవడంతో తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.
- కోటపల్లి మండలంలోని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తికాక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. కోటపల్లి కేజీబీవీలో ఎస్‌వో హరిత, బావనపల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం బొలిశెట్టి బుచ్చన్న ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వాగతం పలికారు.
- రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియం ఎదురుగా గంగాకాలనీ మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకే గది ఐదు తరగతులు, ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నది. ఉన్న గదిలో ఫ్లోరింగ్ కుంగిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులుపడ్డారు. కిటికీలకు తలుపులు లేవు, మూత్రశాలల పనులు ఇంకాపూర్తి కాలేదు. అలాగే శాశ్వత భవనం లేకపోవడంతో సూపర్ బజార్ సమీపంలోని పాత సింగరేణి ఉన్నత పాఠశాలలోనే (మంద మర్రి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల నడుస్తున్నది. పైకప్పు సిమెంట్ రేకులు అక్కడక్కడా పగిలిపోయాయి. యేటా టార్పాలిన్ కప్పిస్తున్నారు.

శ్రీరాంపూర్ : నస్పూర్ జడ్పీ హైస్కూల్‌లో పనులు..

పెంచికలపేట : మొర్లిగూడలో తెరుచుకోని పాఠశాల

చెన్నూర్ : కొత్తగూడెం పాఠశాలలో పూర్తికాని తాగునీటి ట్యాంక్

పాఠశాలలు ప్రారంభం



మందమర్రి : ఫిల్టర్‌బెడ్ పాఠశాలలో విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు, యూనిఫామ్స్, పుస్తకాల పంపిణీ..

మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో బుధవారం బడి గంట మోగింది. విద్యా సంవత్సరం పునఃప్రారంభం కావడంతో పాఠశాలలు తెరుచుకున్నాయి. మొదటి రోజు వచ్చిన విద్యార్థులకు.. స్వాగతం పలుకడంతో పాటు, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులతో కలిసి ఉపాధ్యాయులు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందచేశారు.

- నస్పూర్/దండేపల్లి/కెరమెరి/వాంకిడి/కోటపల్లి/చెన్నూర్/సిర్పూర్(టీ)/చింతలమానేపల్లి/దహెగాం/కాసిపేట/తాండూర్/మందమర్రి/మందమర్రి రూరల్/పెంచికల్‌పేట్/రెబ్బెన/కాగజ్‌నగర్, జూన్ 12

- దండేపల్లి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠ్య పుస్తకాలతో పాటు యూనిఫామ్స్‌ను ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, జడ్పీటీసీ గడ్డం నాగారాణి అందజేశారు. తాళ్లపేట, వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో కూడా అందించారు. ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, హెచ్ ఎంలు శంకర్‌గౌడ్, సుదర్శన్, విజయ లక్ష్మి, సీఆర్పీలు పాల్గొన్నారు. వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పూలు అందించి, ఉపాధ్యాయులు పాఠశాలలోకి ఆహ్వానించారు.
- కెరమెరిలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ పెందోర్ మోతీరాం, వైస్ ఎంపీపీ సయ్యద్ అబూల్ కలాం యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఎంపీడీవో మహ్మద్ అమ్జద్‌పాషా, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఎంపీటీసీ ఇఫ్తేకర్ దేశ్‌ముఖ్, ఏపీఎం జగదీశ్వర్, మండల నోడల్ అధికారి ప్రకాశ్, ఉపాధ్యాయులు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
- వాంకిడి మండలం అర్జుగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలను ఎంపీడీవో వరలక్ష్మి, తహసీల్దార్ దేశ్‌పాండే రోహిత్, ఎంఈవో మనుకుమార్‌తో కలసి ఎంపీపీ ముండే విమలాబాయి, జడ్పీటీసీ అజయ్‌కుమార్ పంపిణీ చేశారు. హెచ్ఎం ధర్మబాయి, ఐకేపీ ఏపీఎం మహేష్, వీవో, మండల సమఖ్య సంఘం లీడర్లు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.
- చెన్నూర్ మండలంలోని ఆస్నాద్, కొమ్మెర, ఎర్రగుంటపల్లితో పాటు పలు గ్రామాల్లో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఎంఈవో కొమ్మెర రాధాకృష్ణ మూర్తి పలు పాఠశాలలను సందర్శించారు.
- సిర్పూర్(టీ) మండలంలోని అచ్చల్లిలో విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూప దుస్తులను ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో కృష్ణమూర్తి పంపిణీ చేశారు. పాఠశాల సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.
- చింతలమానేపల్లి మండలంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఎంపీపీ డుబ్బుల నానయ్య, జడ్పీటీసీ శ్రీదేవి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు.
- దహెగాం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సింగిల్ విండో వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు. మాజీ సర్పంచ్ పుప్పాల లక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు కిషన్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- కాసిపేట మండలం దేవాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ రొడ్డ లక్ష్మి, మండల నోడల్ ఆఫీసర్ రాథోడ్ రమేశ్ విద్యార్థులకు నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందించారు. ఎంపీటీసీ మేరుగు పద్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ములకల ప్రియాంక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ముత్యంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ భోజన్న, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, హెచ్ఎం వెంకటేశ్వర స్వామి, ఉపాధ్యాయులు పుష్పలత, బండ శాంకరి, జ్యోతి, పల్లె కృష్ణ గోపాల్ రావు, మాధవిలత, అనసూర్య, అర్చన పాల్గొన్నారు.
- తాండూర్ మండలం కిష్టంపేట ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు మంగళహారతులు, పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఎంపీడీవో పీ శ్రీనివాస్, ఎంఈవో వాసాల ప్రభాకర్ పలు పాఠశాలలు సందర్శించారు. మాదారం టౌన్‌షిప్ ఎంపీపీ ఎస్, పోచంపల్లి ఎంపీపీఎస్, మాదారం-3 యూపీఎస్ పాఠశాలల్లో ఎంపీటీసీలు సూరం రవీందర్ రెడ్డి, రెబ్బెన యశోద, కిష్టంపేట ఎంపీపీఎస్‌లో ఎంపీటీసీ గోమాస స్వాతి, హెచ్ఎం మాసాడి శ్రీరాములు, ప్రజాప్రతినిధులు, నాయకులు.., తాండూర్ జడ్పీహెచ్ఎస్‌లో ఎంపీటీసీ సిరంగి శంకర్, ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు.
- మందమర్రి మున్సిపాలిటీ పరిధి పాలచెట్టు ఏరియాలోని ఫిల్టర్‌బెడ్ ప్రాథమిక పాఠశాలను వినూత్న రీతిలో అంకరించిన ఉపాధ్యాయులు, బెలూన్‌లు అందించి విద్యార్థులకు స్వాగతం పలికారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు టీ ఇన్నారెడ్డి ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్య శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు జగదీశ్వర్‌గౌడ్, సోము, సుగుణ తదితరులు పాల్గొన్నారు.
- మండలంలోని ప్రభుత్వ ఆదర్శ(మోడల్)లో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ సుందర్, టీఎంసీ మెప్మా రఘురాం, పాఠశాల ఉపాధ్యాయులు పుష్పలత, విజయ నిర్మల పాల్గొన్నారు.
- పెంచికలపేట్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల, ఉపాధ్యాయులు యాదగిరి, శ్రీధర్, గ్రామపెద్దలు స్వాగతం పలికారు.
- రెబ్బెన మండలం గోలేటిలోని పాఠశాలలో ఎంఈవో వెంకటేశ్వరస్వామి, ఎంపీవో రాజేశ్వర్ గౌడ్, గంగాపూర్ కేజీబీవీలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందజేశారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెబ్బెన ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోష్, కో-ఆప్షన్ జౌరొద్దీన్, హెచ్ఎం విజయరాణి, ఐకేపీ ఏపీఎం వెంకటరమణశర్మ, కేజీబీవీ ఎస్‌వో పద్మ, ఎంపీటీసీలు దుర్గం శ్రీవాణి, వోల్వోజి హరిత తదితరులు పాల్గొన్నారు.
- కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అందించారు. పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్, సర్‌సిల్క్ స్కూల్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేందర్, కౌన్సిలర్ జయచందర్, ఆర్డీవో సురేశ్, తహసీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మెప్మా డీఎంసీ మోతీరాం, ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రాజయ్య, ఉపాధ్యాయులు ముకుందం, తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : పుస్తకాలు, దుస్తులు అందిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

రెబ్బెన : గంగాపూర్ కేజీబీవీలో..

పెంచికలపేట్ : జడ్పీ ఉన్నత పాఠశాలలో..

అంగన్‌వాడీ కేంద్రానికి సామగ్రి

సామగ్రి అందిస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ అరుణ్ కుమార్ దాస్

కాసిపేట, జూన్ 12 : కాసిపేట మండలం దేవాపూర్ 3వ అంగన్‌వాడీ కేంద్రాన్నికి దేవాపూర్ ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ అరుణ్ కుమార్ దాస్ బుధవారం రూ.లక్ష విలువ గల సామగ్రి పంపిణీ చేశారు. టీవీ, వాటర్ ప్యూరీఫయర్, కుక్కర్, స్లైడ్ కుర్చీలు, ఆట వస్తువులు అందించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ టీచర్ స్వరూప రాణి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వేణుమాదవ్, సిబ్బంది కిష్టమ్మ, మాజీ వార్డు సభ్యులు చేర్ల లక్ష్మణ్, పోతు సంతోష్ పాల్గొన్నారు.

పరిహారం పెంచాలని వినతి

జైపూర్, జూన్ 12 : జైపూర్ మండలం నర్వ శివారు నుంచి ప్రారంభం కానున్న గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులు.. పరిహరాన్ని పెంచాలని బుధవారం మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన

- 'నమస్తే' కథనానికి స్పందన

కౌటాల, జూన్ 12 : మండలంలోని కనికి, సాండ్‌గాంతో పాటు ఇతర గ్రామాల్లోని నర్సరీలను బుధవారం ఎంపీడీవో అబ్దుల్ నస్రుల్లా ఖాన్, ఎంపీవో మహేందర్ రెడ్డి పరిశీలించారు. మండలంలోని నర్సరీలపై 'నమస్తే'లో 'అధ్వానంగా నర్సరీలు' అని వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. వారి వెంట ఆయా గ్రామాల కార్యదర్శులున్నారు..

బీమా చెక్కు అందజేత..

కౌటాల, జూన్ 12 : మండల కేంద్రానికి చె